జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 4-3-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 264 పేజీలు: 4 వెల : రూ.7




# ఇదేమి.. కొట్టుడు

* అయిన వారికి ఒకలా.. కానివారికి మరోలా
* నిబంధనలు అతిక్రమించి భవన నిర్మాణం
* ఫిర్యాదు చేసిన పలువురు
* భవన యజమాని నుంచి ప్లానింగ్ అసిస్టెంట్ చేతివాటం
* మొక్కుబడిగా పిట్టగోడ గొట్టేసి వెళ్లిపోయిన టౌన్ ప్లానింగ్ సిబ్బంది
* కమిషనర్ ఆదేశాలు పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్
* అతని తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు
* ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లనున్న ఫిర్యాదుదారులు

**శ్రీకాకుళం క్రైం, మార్చి 3 (వార్త):** నగరం నడిబొడ్డున ఉన్న గుడివీధిలో రెండు అడుగుల రోడ్డులో రెండంతస్థుల భవనం అక్రమంగా కడుతున్నారు. దీనికి నగరపాలక సంస్థ అధికారులు ఏవిధంగా ఇచ్చారో గాని భవన నిర్మాణదారుడు మాత్రం రెండు ఫ్లోర్లతో భవనం రాత్రింబవళ్లు నిబంధనలు అతిక్రమించి, ప్లాన్ పాడూ లేకుండా చకచకా కట్టేస్తున్నాడు. దీంతో స్థానికులు కొందరు ఈ భవన నిర్మాణం విషయమై టౌన్ ప్లానింగ్ గుడివీధి సచివలయం టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ పి.జీవన్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఫిర్యాదు కూడా చేశారు. ఆయన పట్టించుకోకపోవడంతో భవన నిర్మాణదారుడితో కుమ్మక్కు అయ్యాడని భావించిన స్థానికులు వెంటనే నగరపాలక సంస్థ కమిషనర్‌కు అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేశారు. పత్రికల్లో సైతం కథనాలు వెలువడ్డాయి. దీంతో కమిషనర్ స్పందించి పోలీసుల సాయంతో అక్రమ నిర్మాణాన్ని కొట్టేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలిచ్చారు. అప్పటికే భవన నిర్మాణదారుడితో కుమ్మక్కయ్యాడని విమర్శలు వస్తున్న టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ పావులు కదిపాడు. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో ఈ అక్రమ నిర్మాణం వద్దకు వచ్చి రెండో ఫ్లోర్‌పైన ఉన్న పిట్టగోడ, డమ్మీ పిల్లర్లను పడగొట్టించి మమ అనిపించేశాడు. దీనిపై స్థానికుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సైతం నగరపాలక సంస్థ ఉన్నతాధికారి ఆదేశాలు లెక్కచేయకపోవడంపై స్థానికులు అవాక్కయ్యారు. ఫిర్యాదుదారులు దీనిపై మరోసారి నగరపాలక సంస్థ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు. అయినవారికి ఒకలా.. కానివారికి మరోలా నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.


అక్రమ.. నిర్మాణం

* రెండడుగుల రోడ్డు.. జీ ప్లస్2 భవనం * గుడివీధిలో నిబంధనలకు వ్యతిరేకంగా భవన నిర్మాణం * ప్లాన్ ఒకటి.. నిర్మాణం మరొకటి * భవన యజమానికి టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ అండదండలు * భవన నిర్మాణంపై గతనెల 21న ఫిర్యాదు * కాసులకు కక్కుర్తిపడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లని టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్


* గ్యాస్ డోర్ డెలివరీ పేరిట అధిక చార్జీలు వసూళ్లు * రూ.50 నుంచి రూ.100 వరకూ లాగేస్తున్న గ్యాస్ బాయ్స్ * ఇదేంటని ప్రశ్నిస్తే గ్యాస్ వేయమంటున్న సిబ్బంది * తమకు సంబంధం లేదంటున్న పలు ఏజెన్సీలు * పొందూరులో కలెక్టర్ గ్యాస్ లబ్ధిదారులతో ముఖాముఖి * అధిక చార్జీ వసూలు చేస్తే ఏజెన్సీ రద్దు చేస్తానని కలెక్టర్ ఆగ్రహం * డోర్ డెలివరీ చార్జీలపై నివేదిక ఇవ్వాలని డీఎస్‌వోకు ఆదేశం

డెలివర్రీ

శ్రీకాకుళం, మార్చి 1 (వార్త): గ్యాస్ డోర్ డెలివరీ పేరిట కొందరు గ్యాస్ బాయ్స్ అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నారు. దూరాన్ని బట్టి ధర అటూఇటుగా రూ.50 నుంచి రూ.100లు వరకూ గ్యాస్ కార్డుదారుల నుంచి ముక్కుపిండి దండుకుంటున్నారు. ఎవరైనా ఇదేంటని ప్రశ్నిస్తే.. రేపటి నుంచి గొడౌన్‌కు వెళ్లి తెచ్చుకోండి.. మేం వేయం అని చెప్పేస్తుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అదనపు వడ్డనను ఇవ్వాల్సివస్తోందని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు మాత్రం అదనపు వడ్డన చేయడం లేదని, కొందరు బాయ్స్ చేస్తూ ఉంటారని, దీనికి తామెలా బాధ్యత వహిస్తామని

గ్యాస్ డెలివరీ చార్జీలు అధికంగా వసూలు చేస్తే చర్యలు

* అటువంటి ఏజెన్సీలను రద్దు చేయండి * డీఎస్‌వోకు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశం * పొందూరులో గ్యాస్ లబ్ధిదారులతో కలెక్టర్ ముఖాముఖి

# గ్యాస్ ఏజెన్సీ సీజ్

* డెలివరీ చార్జీల దోపిడీకి అధికారుల కళ్లెం* సమీప ఏజెన్సీకి బాధ్యతల అప్పగింత

**పొందూరు/శ్రీకాకుళం క్రైం, మార్చి3 (వార్త):** దశాబ్దాలుగా గ్యాస్ ఏజెన్సీ చేస్తున్న దోపిడీకి ఎట్టకేలకు కళ్లెం పడింది. డెలివరీ చార్జీల పేరిట అదనపు వసూళ్లకు పాల్పడిన ఏజెన్సీపై అధికారులు ఉక్కుపాదం మోపారు. ఇటీవల కలెక్టర్ పొందూరు పర్యటించినప్పుడు ఇక్కడి మహిళలు గ్యాస్ డెలివరీ అదనపు చార్జీలు మోతను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే స్పందించి అధికారులకు విచారణ జరపాలని ఆదేశించారు. దీంతో అధికారులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్యాస్ వినియోగదారులను విచారించి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. దీంతో కలెక్టర్ం ఏజెన్సీని సీజ్‌చేయా లంటూ ఆదేశాలు జారీచేశారు. పొందూరులోగల సింహాద్రి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్‌లు చేస్తున్న అదనపు వసూళ్లకు ఏజెన్సీని బాధ్యులను చేస్తూ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి స్థానిక తహసీల్దార్ కె.వెంకటేష్ సీజ్‌చేశారు. జేసీ ఆదేశాలమేరకు గ్యాస్ వినియోగదార్లు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా రణస్థలం గ్యాస్ ఏజెన్సీకి ఇక్కడి బాధ్యతలు అప్పగించారు. సోమవారం సీజ్‌చేసిన గ్యాస్ గోదాంను వీఆర్‌వోల సమక్షంలో తహశీల్దార్ తెరిచి రణస్థలం ఏజన్సీకి గ్యాస్ సిలెండర్ల నిల్వలను అప్పగించారు.

పొందూరులోని సింహాద్రి ఇండేన్ గ్యాస్ ఏజన్సీపరిధిలో సుమారు నెలకు రూ.5.20 లక్షలు డెలివరీ చార్జీల కింద వసూళ్లు చేస్తున్నారని తెలిసింది. ఈ ఏజెన్సీ పరిధిలో పొందూరు, జి.సిగడాం, సంతకవిటి, లావేరు, ఎచ్చెర్ల మండలాలు ఉన్నాయి. ఈ ఐదు మండలాల పరిధిలో దాదాపుగా 30వేలమంది వినియోగ దారులు ఉన్నారు. వీరిలో దాదాపుగా రెండువేల మంది గ్యాస్ వినియోగించకపోయినా 28వేలమంది వినియోగిస్తున్నారు. వీరిలో ప్రతీనెల సుమారుగా 13వేలమంది వినియోగదార్లు గ్యాస్‌ను డెలివరీ చేస్తున్నారు. వీరినుంచి డెలివరీ చార్జీల రూపంలో ప్రతీనెలా రూ. లక్షల్లో వసూలు చేస్తున్నారు. కేవలం ఒక సిలెండర్‌కు రూ.40 అనుకుంటే నెలకు రూ.5.20లక్షల వరకూ వసూలవుతోంది.

# ధనుష్ వైద్య పరీక్షలకు రూ.10వేల విరాళం



**మందస, మార్చి 3(వార్త):** మందస పొందర వీధిలో గల పేద కుటుంబానికి చెందిన పొందర ధనుష్‌కు చిన్నతనం లోనే గుండె రంధ్రం ఉండడంతో ఆదుకోవడానికి దాతలు ముందుకు వచ్చారు.. విజయవంతంగా శస్త్ర చికిత్స జరగగా, మరోసారి వైద్య పరీక్షలకు పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ధనుష్ కుటుంబం బయలుదేరింది. వైద్య, ప్రయాణ ఖర్చులకై సోషల్ వర్కర్ ఇప్పిలి కేశవరావు(చిట్టి) రూ.10వేలను ధనుష్‌కు అందజేశారు. ధనుష్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని చిట్టితో పాటు దాతలు, స్థానికులు ఆకాంక్షించారు.

# పోలీసు శాఖ ప్రతిష్టను పెంచండి

**-ప్రొబేషనరీ ఎస్ఐలకు**

**ఎస్పీ మహేశ్వర రెడ్డి సూచన**



**శ్రీకాకుళం, మార్చి 3(వార్త):** ఇటీవల అనంతపురం జిల్లా పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తి చేసిన ప్రొబేషనరీ ఎస్సైలు సోమవారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వీరు శిక్షణ అనంతరం విశాఖపట్నం రేంజ్ కార్యాలయంలో హాజరవుగా, రేంజ్ డీఐజీ గోపి నాథ్ జట్టి జిల్లాకు ఐదుగురు ప్రొబిషనరీ ఎస్సైలను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశాను. జిల్లా ఎస్పీని కలిసిన వి.హేమంత్ కుమార్,టీ. వెంకటేష్, ఎస్.శ్రీనివాస్, బి. మోహిని, కె. ప్రేమల దేవి జిల్లాలో స్టేషను రైటర్ విధులు,బీట్ విధానం, ముఖ్యమైన కేసులు దర్యాప్తు, స్టేషన్లో ముఖ్యమైన రికార్డుల నిర్వహణ, బంధోబస్త్, ప్రజా సమస్యలు పరిష్కారం తదితర అంశాలలో ప్రాక్టికల్ శిక్షణ పొందుతారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,పోలీస్ శాఖలోకి కొత్తగా చేరుతున్న నూతన ప్రొబిషనరీ ఎస్సైలకు అభినందనలు తెలిపి, విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా, అంకిత భావం, క్రమశిక్షణ, నిజాయతీ, పారదర్శకతంగా విధులు నిర్వర్తిస్తు, ప్రజలకు అత్యుత్తమ పోలీస్ సేవలు అందించి, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులను నిర్వర్తించాలని సూచించారు.ప్రాక్టికల్ ట్రైనింగ్ లో బేసిక్ పోలీసింగ్ విధానం గురించి పూర్తి స్థాయిలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు.



## విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు

**శ్రీకాకుళం, మార్చి 3(వార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో జరుగుతున్న మహిళ సాధికారత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించిన పోలీస్ అధికారులు. ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని వివిధ పాఠశాల, కలశాల విద్యార్థులకు మహిళల సాధికారత, హక్కులు,సమానత్వం' వంటి అంశాలపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యాస రచన పోటీల ద్వారా వ్యక్తపరిచారు.మార్చి 08 అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి,సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. అనంతరం ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో తక్షణ సహాయంగా డయల్ 100,112 నెంబర్ల ద్వార పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ అధికారులు విద్యార్థిలను సూచించారు.

## తెలంగాణలో ఉన్న ఏపీ హెూంగార్డులను..

# రాష్ట్రానికి బదిలీ చేయాలి

**- అఖిలభారత యువజన సమాఖ్య డిమాండ్**



**శ్రీకాకుళం, మార్చి 3(వార్త):** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ హెూంగార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఈరోజు శ్రీకాకుళం అడిషనల్ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కే.వెంకట రమణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు చెందిన పలువురు హెూంగార్డులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సెలెక్ట్ అయి రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ఉండిపోవాల్సి వచ్చిందని, వారంతా అక్కడ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చడం జరిగిందని, హెూంగార్డులను మాత్రం మార్చలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన హెూంగార్డులు పనిచేస్తున్నారని, కుటుంబాలు ఆంధ్రప్రదేశ్ లో ఉండటం వలన ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది పిల్లలు తెలంగాణలో చదువుతున్నారని, వారు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ స్థానికతను కోల్పోవాల్సి వస్తుందనే విషయంపై వారు ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు. 11 ఏళ్లగా స్వరాష్ట్రాలకు వెళ్లాలని ఎదురుచూస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని, తెలంగాణ ప్రభుత్వం హెూంగార్డుల బదిలీలకు అభ్యంతరం లేదని తెలిపిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పందించలేదని పేర్కొన్నారు. కావున వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ హెూంగార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పోగోటి వాసు, ఉపాధ్యక్షులు. వేణు, వసంతరావు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ హయాంలో కాశీబుగ్గ ఫ్లైఓవర్ కు మహర్దశ




**మందస, మార్చి 3(వార్త):** కూటమి ప్రభుత్వ హయాంలో కాశీబుగ్గ ఫ్లైఓవర్ కు మహర్దశ దక్కనుందని భారతీయ జనతా పార్టీ మందస మండల అధ్యక్షుడు తెలుకుల సురేష్ అన్నారు. మందస పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఎట్టకేలకు కాశీబుగ్గ ఫ్లైఓవర్ రైల్వే బ్రిడ్జ్ నిర్మాణానికి మోక్షం కలిగిందన్నారు. బడ్జెట్ లో రైల్వే ఇంజనీరింగ్ శాఖ ఉత్తర్వుల మేరకు సుమారు రూ.46.64కోట్ల నిధులు మంజూరుకు జీవో విడుదల చేసిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో రైల్వే శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పనులు జరుగుతాయని రైల్వేశాఖ తెలియజేయడం జరిగిందన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కూటమి సర్కార్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకానికి సార్థకత చేకూరుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవి మందస మండలం బీజేపీ అధ్యక్షుడు తెలుకుల సురేష్ ధన్యవాదాలు తెలిపారు. మరిన్ని అభివృద్ధి పనులు పలాస నియోజకవర్గంలో శరవేగంగా జరగాలని కోరారు.

## కార్మిక చట్టాలు అమలు చేయాలి

**మందస, మార్చి 3(వార్త):** మందస జీడి యాజమాన్యాలు కార్మికులకు వేతన ఒప్పందం వెంటనే చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. మందస మండలం జీడి పరిశ్రమల కార్మికుల సమావేశం భైరిసారంగపురం సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ జీడి యాజమాన్యాలు కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులకు చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు చేయకుండా తీవ్ర శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాయని అన్నారు. గత వేతన ఒప్పందం ముగిసి 8నెలలు దాటినా నూతన వేతన ఒప్పందం చేయలేదని అన్నారు. జీడి యాజమాన్యాలు కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరి వీడి వెంటనే వేతనఒప్పందం చేయాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. కార్మికులకు చట్ట ప్రకారం పి.ఎఫ్, ఇ.యస్ ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు మందస మండల కన్వీనర్ కె.కేశవరావు, బి.చంద్రమ్మ, హేమావతి, బి.భారతి, జి.బాలమ్మ, సి.హెచ్.జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.




# భక్తులతో కిటకిటలాడిన సంగాం





**వంగర, మార్చి 3(వార్త):** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నాడు ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో ఒకటైన సంగాం శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ ఏడాది మహాశివరాత్రి సందర్భంగా ఒకే ఒక్క సోమవారం రావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివునికి పూజలు జరుపుకున్నారు. ఎక్కడ చూసినా ఎటు వెళ్లిన భక్తులతో ఆలయ ప్రాంగణం తో పాటు, ఆలయమంతా శివనామ స్మరణతో మారు మ్రోగింది. సోమవారం వేకువ జాము నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మూడు నదులు సువర్ణముఖి, వేగావతి, నాగావళి కలిసే ప్రదేశంలో స్నానాలు ఆచరించి శివ పూజలు జరిపారు. భక్తులకు శివలింగం వద్ద ఆలయ ప్రధాన అర్చకులు, సిద్ధాంతం గణపతి రావు, సహా అర్చకులు ఎస్ చిన్ని బాబు, అర్చకులు ఆధ్వర్యంలో పూజలు జరిపి భక్తులకు ప్రసాదాలను అందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయం ఈవో శ్యామల రావు, చైర్మన్ బోను ఆనందరావు, స్థానిక మాజీ సర్పంచ్ బొడ్రోతు శ్రీనివాసరావు , ఆలు కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాజాం రూరల్ సిఐ సిహెచ్ ఉపేంద్రరావు, ఎస్సై షేక్ శంకర్ లు అన్ని ఏర్పాటు చేపట్టారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అభయాంజనేయ స్వామికి మాజీ ఎంపీ పూజలు



**వంగర, మార్చి 3(వార్త):** గీతానాపల్లిలో జరిగిన అభయ ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో సోమవారం మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ నెయగాపుల శివరామకృష్ణ , గ్రామస్తులు ఆయనకు శాలువా కప్పి స్వాగతించారు. అనంతరం ఆయన ఎంపీపీ యు.సురేష్‌ముఖర్జీ, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులతో కలిసి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## హరిపురం సీహెచ్‌సీలో మంచినీటి సౌకర్యం పునరుద్ధరణ

**మందస, మార్చి 3(వార్త):** మందస మండలంలోని హరిపురం సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంచినీటి కొరత ఉంది. గత వారం రోజులుగా నీటి సౌకర్యం లేకపోవడంతో రోగులు, డాక్టర్లు, సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు. సమస్యను సీహెచ్సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఏర్పుల జోగారావుకు తెలియజేయడంతో ఆయన సీహెచ్సీ సూపరింటెండెంట్ డాక్టర్ కణితి స్వరాజ్యలక్ష్మితో సమస్య తీవ్రతను చర్చించారు. ఆమె కూడా తక్షణమే స్పందించి, బోర్లు మరమ్మతులకు ఆదేశించారు. దీంతో స్వచ్ఛందసంస్థ సభ్యుడు గొలుసు మురళీకృష్ణ, భారతీయ జనతాపార్టీ నాయకులు రౌతు చిరంజీవరావు, ఇప్పిలి వెంకటరావు దగ్గరుండీ మరీ వాటర్ స్కీంనకు మరమ్మతులు చేసి, తాగునీరు అందించారు. తక్షణమే స్పందించిన డాక్టర్ స్వరాజ్యలక్ష్మికి వారు కృతజ్ఞతలు తెలిపారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు అభినందనలు తెలిపారు.

## మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు



**మందస, మార్చి 3(వార్త):** మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలున్నాయని, వాటిని తెలుసుకోవాలని మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అన్నారు. మందస మండలంలోని బాలిగాం గ్రామంలో గల ఆదిత్య కళాశాలలో జరిగిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐపీసీ 354, ఐపీసీ 376 వంటి సెక్షన్ల మీద, గృహహింస, ఫోక్సో యాక్ట్ గురించి తెలిపారు. మహిళల భద్రత గురించి హెల్ప్ లైన్ నెంబర్లు 181 మహిళల అత్యవసర పరిస్థితిలో సహాయం, 1091 లైంగిక వేధింపులు, హింస 112 ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం, బేటి బచావో బేటి పడావో, బాలికల రక్షణ అభివృద్ధికి ప్రత్యేక పథకం వంటి పథకాలపై అవగాహన కల్పించారు. మార్చి 8న మహిళా దినోత్సవ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వ్యాచరచన పోటీలను మందస పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు కళాశాల ప్రిన్సిపల్ బి.ప్రవీణ్, హరికృష్ణ, ప్రసాద్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, పీఓలు జి.సోమేశ్వరరావు, రవిశంకర్, కృష్ణరావు, వైస్ ప్రిన్సిపల్ బమ్మిడి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో సైన్స్, క్విజ్ పోటీలు

**ఇచ్ఛాపురం, మార్చి 3(వార్త):** మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ క్విజ్ పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శన పోటీలు మున్సిపల్ ప్రాథమిక పాఠశాల పంజా వీధిలో నిర్వహించారు. ఈ పోటీలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రాథమిక స్థాయి సైన్స్ క్విజ్ పోటీ విజేత ఇన్నేసుపేట విద్యార్థులు, ప్రాథమికొన్నత స్థాయి క్విజ్ పోటీ విజేత ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇచ్ఛాపురం విద్యార్థులు. సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శనలో విజేత మండపల్లి విద్యార్థులు, వైజ్ఞానిక చర్చ విభాగంలో విజేతలుగా కొత్తశాసనం విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరు మంగళవారం పలాసలో జరగబోవు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎం ఈ వో లు కురమాన అప్పారావు, విశ్వనాథం లు తెలిపారు. ఇటువంటి వైజ్ఞానిక పోటీలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల్ని , వీరిని సమాయత్తం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయురాలు ధనలక్మిబాయి, కామరాజు ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# టెక్కలి అర్బన్ పీఎస్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**టెక్కలి, మార్చి 3(వార్త):** టెక్కలి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.రిసెప్షన్ కేంద్రంలో రికార్డుల నిర్వహణ ప్రజా సమస్యలు పరిష్కార తదితర అంశాలను పరిశీలించి ప్రజల సమస్యలకు ప్రాధాన్యత, ఇస్తూ పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న ముఖ్యమైన కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి,వాటి దర్యాప్తు,పురోగతిపై ఆరా తీసారు. విజిబుల్ పోలీస్ సింగ్ లో భాగంగా నూతన ఎం .వి చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ట్రాఫిక్ నిబంధనలపై, రోడ్డు ప్రమాదం నివారణ చర్యలపై అవగాహన కల్పించాలని అన్నారు.గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు నిరంతరం నిర్వహించాలన్నారు.గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు,గ్రామ సందర్శన,మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న వివిధ రకాల మోసాలపై ప్రజలుకు విస్తృత స్థాయిలో అవగాహన



కల్పించాలన్నారు.రౌడీ షీటర్లు,చెడు నడత కలిగిన వ్యక్తులపై, పాత నేరస్థలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీలను మరింత పటిష్టంగా నిర్వహించాలని సీఐ విజయ కుమార్ ను పలు అంశాలపై ఆదేశించారు.

# బడ్జెట్‌లో సంక్షేమానికి ప్రాధాన్యత

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, మార్చి 3(వార్త):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్ట మొదటి పూర్తిస్థాయి బడ్జెట్ లో సంక్షేమానికి, అభి వృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగింది. వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరు ద్ధరిస్తూ అనేక సవాళ్లను, సంక్లిష్ట పరిస్థితులను అధిగ మించి రాష్ట్రాన్నిపునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొం దించిన ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుకి ధన్యవాదాలు తెలి యజేస్తున్నామున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగిందిని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, రైతుల, మహిళల కొనుగోలు శక్తి పెరిగేలా, ప్రాంతీయ అసమానతలు అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకర ణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా బడ్జెట్ రూపొందించా రని తెలిపారు. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి బడ్జెట్ లో మూలధన వ్యయానికి అధిక నిధులు కేటాయించడం జరిగింది. బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు.



# సునీల్‌కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి



**శ్రీకాకుళం, మార్చి 3(వార్త):** దళితుల ధైర్యం సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శ్రీకాకుళంలో ఏఐమ్ ,దళిత సంఘాల జెఏసి నాయకులు సంయుక్తంగా శాంతియుత నిరసన ప్రదర్శన చేసారు. సస్పెన్షన్ ను తక్షణం ఎత్తివేయాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను ఆద్వర్యంలో సోమవారం మద్యాహ్నం శ్రీకాకుళంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుతంగా నిరసనను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐమ్ నాయకులు,సైనికులతో పాటు దళిత సంఘాల జెఏసి నేతలు పాల్గొన్నారు. ఏఐమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను , దళిత సంఘాల జెఏసి కన్వీనర్ డా.కంఠ వేణుతో పాటు ఇతర నేతలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సీనియర్ ఐపిఎస్ అధికారిపై వేధింపులను ప్రభుత్వం ఆపాలని డిమాండ్ చేసారు. కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని కోరారు.దళిత ఐపిఎస్ అధికారి ,రాష్ట్ర డీజీపి కాకూడదన్న దురుద్దేశ్యంతోనే ఆయనపై ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం పి.వి.సునీల్ కుమార్ పై చర్యలు తీసుకుంటుందని వారు ఆరోపించారు. వుయ్ స్టాండ్ విత్ పి.వి.సునీల్ కుమార్ అంటూ శాంతియుత నిరసనలో పాల్గొన్న ఏఐమ్ నాయకులు,దళిత సంఘాల జెఏసి నేతలు మద్దతును తెలియజేసారు. ప్రజాస్వామ్య పంథాలో శాంతియుతంగా వారు నిరసనలను తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తైక్వాండో శ్రీను,దళిత సంఘాల జెఏసి కన్వీనర్ డా. కంఠ వేణులు మాట్లాడుతూ సీనియర్ ఐపిఎస్ అధికారి పి.వి.సునీల్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఖండించారు. ముందస్తు అనుమతి లేకుండా విదేశాలకు వెళ్ళారన్న కారణం చూపిస్తూ ఆయనను సస్పెండ్ చేయడం వెనుక కుట్రకోణం దాగి ఉందని ద్వజమెత్తారు. రాష్ట్రంలో సీనియర్ ఐపిఎస్ అధికారిగా ఉన్న పి.వి.సునీల్ కుమార్ ను డీజీపి రేసు నుంచి తప్పించేందుకే సస్పెన్షన్ వేటు వేసినట్లుగా వారు ఆరోపిస్తున్నారు. దళిత ఐపిఎస్ అధికారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి డీజీపి కాకుండా అడ్డుకోవడానికి ఎన్ డిఏ కూటమి ప్రభుత్వ పెద్దలు పన్నిన పన్నాగంలో భాగంగా ఈ సస్పెన్షన్ ను చూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫారిన్ లీవ్ పెట్టి తన సొంత ఖర్చులతో సునీల్ కుమార్ విదేశీ పర్యటనలకి వెళ్తే తప్పేంటని ప్రశ్నించారు. ఎస్.సి వర్గీకరణకి వ్యతిరేకంగా పి.వి.సునీల్ కుమార్ పోరాడుతుండడంతో పాటు దళిత సంఘాల జెఏసిల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సభలు,సమావేశాలలో పాల్గొంటున్న కారణంగా ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం ఆయనపై మొదట నుంచి కక్ష పూరితంగానే వ్యవహరిస్తుందని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఆయనను పథకం ప్రకారం పోస్టింగ్ ఇవ్వకుండా ప్రక్కన పెట్టి,నెలల తరబడి విఆర్ లోనే ఉంచుతూ వస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమిలో భాగస్వామిగా ఉన్న రఘురామకృష్ణంరాజు ఒత్తిడి మేరకు పి.వి.సునీల్ కుమార్ పై కేసు కూడా నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. తాజాగా డీజీపి రేసు నుంచి సునీల్ కుమార్ ను తప్పించడం కోసం పథకం ప్రకారం సస్పెండ్ చేసారని వారు ఆరోపించారు. దళిత ఐపిఎస్ అధికారిపై ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తుండడాన్ని యావత్ దళిత సమాజం గమనిస్తుందని పేర్కొన్నారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం ఆ వర్గాలకు చెందిన అధికారులను టార్గెట్ చేసుకుని కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం దారుణమన్నారు. ఇప్పటికైనా పి.వి.సునీల్ కుమార్ పై కక్ష సాధింపు చర్యలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని వారు కోరారు. పి.వి.సునీల్ కుమార్ పై విధించిన సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేసారు. ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం తీరుమార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదని తైక్వాండో శ్రీను,డా.కంఠ వేణులు హెచ్చరించారు. ఈ శాంతియుత నిరసన కార్యక్రమంలో అంబేద్కర్స్ ఇండియా మిషన్ ,దళిత సంఘాల జెఏసి నాయకులు,సైనికులు యజ్జల గురుమూర్తి,పురుషోత్తం రాంబాబు, పెయ్యల చంటి ,భూషణ్, అబ్బాస్,కొత్తూరు సత్యన్నారాయణ,సుంకు రమణ, అరుబారికి రాజు,పట్నాన మహేష్, సాకేటి నాయుడు,రమణ, అరుబారిక రామలక్ష్మణ, యలగాడ దేవ, మహిళా సభ్యులు లింగాల మల్లేశ్వరీ,సీర రాజేశ్వరీ,నీలాపు హారతి, శంకర్, కళ్యాణ్,లింగాల దిలీప్,సలంపూడి వరప్రసాద్,గొండు నవీన్,చప్పల అవినాష్,పాకర్ల అఖిల్,తేజ, శ్యామ్ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం


**శ్రీకాకుళం క్రైం, మార్చి 3 (వార్త):** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం నగరంలోని హెచ్‌పీఎన్ డిగ్రీ కళాశాలలో సోమవారం అవగాహన కార్యక్రమాన్ని ఎస్ఐ ఎం.వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళల హక్కులపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ ఎం.సరోజిని, హెడ్‌కానిస్టేబుల్ బి.ఉమారాణి, పోలీసులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా.. గాదె




**శ్రీకాకుళం మార్చి 3 (వార్త):** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా సాగింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని అధికారులు ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి మూడో స్థానంలో నిలిచారు. ఎలిమినేషన్ ప్రక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించారు. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. దాదాపు 1000కి పైగా ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా ఉండగా.. తొలి నుంచి ఆధిక్యంలో కొనసాగిన పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు.




మరోవైపు, కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో ఉన్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కించారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగింది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పాల్గొంటున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు.

*** రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం * తొలి నుంచి ఆధిక్యం * రెండో స్థానంలో రఘువర్మ, మూడో స్థానంలో విజయగౌరి * ఉత్కంఠగా సాగిన కౌంటింగ్ ప్రక్రియ * వెయ్యికిపైగానే చెల్లని ఓట్లు**



# పోర్టు రోడ్డు నిర్మాణ పనులపై వివాదం

*** సాల్ట్ కంపెనీ.. మూలపేట పోర్టు కాంట్రాక్టర్ ప్రతినిధుల మధ్య గొడవ * దౌర్జన్యంగా రోడ్డు పనులు చేస్తున్నారంటున్న కంపెనీ ప్రతినిధులు * ఆర్డీవో ఆదేశించిన ఆగని పనులు * పోర్టు యాజమాన్యం హైకోర్టు స్టేటస్‌కో ఆదేశాలను దిక్కరిస్తున్నారంటు ఆరోపణలు * చూసిచూడనట్లు వదిలేస్తున్న అధికారులు**

**సంతబొమ్మాళి, మార్చి 3 (వార్త):** మూలపేట పోర్టుకు చేపడుతున్న రోడ్డు పనుల్లో వివాదం రాజుకుంటుంది. ఉప్పు ముడులపై ఎటువం టి అనుమతులు లేకపోవడమే కాకుండా అక్కడ ఉప్పుసాగు చేస్తున్న సాల్ట్ కంపెనీ ప్రతి నిధులకు సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా రోడ్డు వేస్తున్నా రంటు ఆరోపిస్తున్నారు. హైకోర్టు స్టేటస్‌కో ఆదేశాలు న్న వాటిని పోర్టు ప్రతినిధులు ధిక్కరిస్తూ మూలపేట పోర్ట్‌కు రోడ్డు పనులు వేయడం సమంజసం కాదంటున్నారు. ఆ యాజమాన్యం ఉప్పుమడుల్లో దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణం చేపట్టడంతో అడ్డుకున్న ఉప్పు కార్మికులపై దాడి చేయడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే నౌపడ సాల్ట్ రన్ 1956 ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ గత 65 ఏళ్లుగా 400 ఎకరాల్లో ఉప్పుసాగును చేస్తున్నారు. వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా నష్టపరిహారం చెల్లించకుండా ఉప్పుమడులు మీదుగా పోర్ట్ యాజమాన్యం రోడ్డు నిర్మాణం చేపడుతుండడంతో ఆ ప్రాంతంలో వివాదం తీవ్రమవుతుంది. ఉప్పు తయారీ యాజమాన్యం, కార్మికులు పోర్ట్ రోడ్డు నిర్మాణం పనులను అడ్డుకున్నా ఫలితం లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఇటీవల రోడ్డు పనులు ఆపాలని యధావిధిని కొనసాగించాలని స్టేటస్ కో ఆర్డర్ జారీ చేసినట్టు సాల్ట్ యాజమాన్యం చెబుతుంది. హైకోర్టు ఆర్డర్ కాపీని జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఇతర ఉన్నతాధికారులకు మెయిల్ ద్వారా ఉప్పు కంపెనీ యాజమాన్యం



అందజేసింది. హైకోర్టు ఆదేశాలతో టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి ఉప్పు సాగు మడులు మీదుగా నిర్మాణం చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణ పనులు న్యాయస్థానం సూచనలు మేరకు ఆపాలని పోర్ట్ యాజమాన్యా ప్రతినిధులకు తెలిపారు. దీంతో వారం రోజులు పాటు రోడ్డు నిర్మాణ పనులను పోర్ట్ యాజమాన్యం నిలుపుదల చేసింది. అనంతరం శుక్రవారం అర్ధరాత్రి నుండి రోడ్డు నిర్మాణ పనులను పోర్ట్ యాజమాన్యం శరవేగంగా చేపట్టింది. మరుసటి రోజు శనివారం నిర్మాణం జరుగుతున్న రోడ్డు పనులను అక్కడే ఉన్న ఉప్పు కార్మికులు, యాజమాన్యం అడ్డుకున్నారు. దీంతో పోర్టు సిబ్బంది ఉప్పు కార్మికులపై దాడి చేసి వారు వద్ద ఉన్న సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకుని తిరిగి మాపై దాడి చేశారంటూ పోలీసులకు పోర్ట్ సిబ్బంది ఫిర్యాదు చేశారని సాల్ట్ ప్రతినిధులు వాపోతున్నారు. దీంతో ఆ రాత్రి ఉప్పు తయారీ యాజమాన్య సిబ్బందిని పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి కొన్ని గంటల తర్వాత విడిచిపెట్టారు. దీంతో భయాందోళన చెందిన ఉప్పు తయారీ సిబ్బంది లో కొందరు తమ సొంత ఊర్లకు వెళ్లిపోయారు. ఈ విషయాన్ని ఏ అధికారికి చెప్పిన పట్టించుకోలేదని ఉప్పు తయారీ యాజమాన్యం వాపోయింది. ఉప్పు మడుల్లో రోడ్డు వేయడం వల్ల ఉప్పు సాగు ప్రశ్నార్ధికంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన పోర్టు యాజమాన్యం దౌర్జన్యంగా రోడ్డు నిర్మాణం చేపట్టడంపై ఎన్.ఎస్ సాల్ట్ కంపెనీ ప్రతినిధులు, సుధాకర్ షా, సిబ్బంది సోమవారం ఆందోళన వ్యక్తంచేశారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. ప్రారంభంలో పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో వివాదం ముదిరిపాకన పడితే స్థానికంగా సమస్యలు ఉత్పన్నమవుతాయని ఆ ప్రాంతీయులు సైతం కోరుతున్నారు. రోడ్డు పనులు ఏకపక్షంగా చేపట్టడం అన్యాయమనే స్థానికులు వాపోతున్నారు. అందుచేత ఉన్నతాధికారులు ఆప్రాంతంలో పర్యటించి సమస్య జఠిలం కాకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## 27 కేజీల గంజాయితో నలుగురి అరెస్టు



**పలాస, మార్చి 3(వార్త):** గంజాయి అక్రమ రవాణా చేసేవారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని కాశీబుగ్గ డిఎస్పి వెంకట అప్పారావు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాశీబుగ్గ రైల్వే స్టేషన్లో 27 కేజీల గంజాయితో నలుగురిని సోమవారం పట్టుకున్నామన్నారు.గంజాయి ముఠాను పట్టుకునేందుకు ప్రత్యేక నిఘా వేశామని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారు ఎంతటి వారైనా సరే సహించేది లేదని పలాస నగరానికి చేరుకొనే అన్ని రహదారులను ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అన్నారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపండి

**- డీఆర్సీ సమావేశాలకు సమాచారం అందించండి**

**- కలెక్టర్‌ను కోరిన జనసేన**

**జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్**



**శ్రీకాకుళం, మార్చి 3(వార్త):** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పది నియోజకవర్గాల్లోని ప్రజాసమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ను ఆయన ఛాంబర్‌లో సోమవారం కలుసుకొని సమస్యలను వివరించారు. జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో చేపడుతన్న జనవాణి కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుంచి ప్రజలు తమ సమస్యలను వివరిస్తున్నారన్నారు. వాటిని ఆయా జిల్లా అధ్యక్షులకు వివరించి పరిష్కరించాలని అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశిస్తున్నారని చెప్పారు. ఆమదాలవలస, పలాస, శ్రీకాకుళం, టెక్కలి నియోజక వర్గాల ప్రజల నుంచి వినతులు అధికంగా వస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు. సమస్యలను సాదారంగా విన్న కలెక్టర్ సమస్యల పరిష్కారం దిశగా సానుకూలంగా స్పందించాలని చంద్రమోహన్ తెలిపారు. త్వరలోనే ఆయా సమస్యలకు సంబంధించి వినతిపత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేయడం కూడా జరుగుతుందన్నారు. అదే విధంగా అన్ని నియోజకవర్గాల్లో జనసేన నాయకులు ఆయా మండల అధికారులను కలిసి సమస్యలను వివరించి వినతిపత్రాలు అందజేస్తారని తెలిపారు. మండల నాయకులు ఆయా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. డీఆర్సీ సమావేశాలకు ఆయా రాజకీయ పార్టీలకు సమాచారం ఇచ్చిన విధంగానే జనసేన పార్టీ నాయకులకు కూడా సమాచారం అందజేయాలని కలెక్టర్‌ను కోరామని చంద్రమోహన్ చెప్పారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని పిసిని చంద్రమోహన్ వివరించారు.

# రహదారి నిబంధనలు మీరితే భారీగా జరిమాన

**-మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్**



**మందస, మార్చి 3(వార్త):** రహదారి నిబంధనలు దాటితే భారీగా జరిమానా విధించనున్నట్టు మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ చెప్పారు. ఇప్పటి వరకు సాధారణంగా ఉన్న పెనాల్టీలు భారీగా పెరిగాయన్నారు. మందసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం రహదారి నిబంధనలను కఠినతరం చేసిందన్నారు. ప్రజల ప్రాణాలను రక్షణలో భాగంగా ఈ చర్యలు తీసుకుందన్నారు. ప్రతీ ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న మోటారు వాహనాలు-మోటారు వాహనాల సవరణ చట్టం-1988 జీఓ ఎంఎస్ నెంబరు.21 ప్రకారం మోటారు వాహనాల చట్టం, 1988లో సెక్షన్ 200 కింద నేరాలు నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే గతంలో రూ.100లు ఫైన్ విధించేవారు. ప్రస్తుతం రూ.1000లకు పెరిగిందన్నారు. అదేవిధంగా హెల్మెట్ లేకుండా పిలియన్ రైడర్ కు గతంలో రూ.100లు ఉండగా, నేడు రూ.1000లు, సక్రమంగా నంబరు ప్లేటు లేకపోతే గతంలో రూ.100లుండగా.. ప్రస్తుతం రూ.300లు, పెద్ద వాహనాలకు రూ.600లు విధించనున్నామన్నారు. డాక్యుమెంట్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే గతంలో వంద రూపాయలుండేదని, నేడు రూ.300లు, పెద్ద వాహనాలకు రూ.600లు, యూనిఫాం లేకుండా నడిపితే టాక్సీ డ్రైవర్కు గతంలో రూ.100లు, నేడు రూ.150లు, పెద్ద వాహనాలకు రూ.300లు, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా, మైనర్లు వాహనాలు నడిపినా.. పాత జీఓ ప్రకారం రూ.1000లు ఉండేదని, ప్రస్తుతం రూ.5000లకు పెరిగిందన్నారు. అధికవేగంతో వాహనాలు నడిపితే నాడు రూ.400లుండగా, నేడు వెయ్యి రూపాయలు, పెద్ద వాహనాలకు రూ.2వేలు, ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తే గతంలో రూ.1000లు కాగా, నేడు హెవీ వాహనాలకు మొదటిసారి రూ.2వేలు, రెండవసారి అయితే రూ.10వేలు ఫైన్ విధించడం జరుగుతుందన్నారు. అన్ సేఫ్ కండీషన్ వాహనాలు, సౌండ్ పొల్యూషన్ వాహనాలు నడిపితే గతంలో ఉన్న రూ.1000లను ప్రస్తుతం రూ.1500లు, పెద్ద వాహనాలకు రూ.3వేలుకు పెరిగిందన్నారు. ఇనెన్స్ లేకుండా వాహనాలు నడిపితే రూ.1000లకు ప్రస్తుతం మొదటిసారి రూ.2వేలు, రెండవసారి పట్టుబడితే రూ.4వేలు, అనధికార వాహనాలను నడపడానికి అనుమతి ఇచ్చినచో రూ.1000లను ప్రస్తుతం రూ.5వేలకు పెంచడం జరిగిందన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తే గతంలో వెయ్యి రూపాయలుండేదని, కొత్త చట్టాలు ప్రకారం మొదటిసారి రూ.1500లు, రెండవసారి దొరికితే రూ.10వేలు ఫైన్ విధిస్తామన్నారు. ఈ నిబంధనలకు మార్చి ఒకటవ తేదీ నుంచే అమల్లోకి వచ్చాయన్నారు. వాహనదారులు కొత్త రూల్స్ను తప్పక తెలుసుకోవాలన్నారు. వాహనాలను నిబంధనల ప్రకారమే నడపాలని, లేకపోతే పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ హెచ్చరించారు.

# బొడ్డపాడులో కొనసాగుతున్న రాష్ట్ర కబడ్డీ పోటీలు



**పలాస, మార్చి 3(వార్త):** పలాస మండలం బొడ్డపాడు లో బొడ్డపాడు యువజన సంఘము 71వ వార్షికోత్సవ సందర్భంగా జరుగుతున్న రాష్ట్ర ఓపెన్ కబడ్డీ పోటీలు మూడో రోజుతో ముగియ నున్నాయి .ఈ పోటీలకు ముఖ్య అతిధిగా జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, పలాస నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త వెంకన్న చౌదరి హాజరు అయ్యారు . ఈ పోటీలలో సుమారు 28 జట్లు పాల్గొన్నాయి. ప్రస్తుతం మామిడిపల్లి , జన్సి ఇవె%శీ%ట్స్ జట్లు మధ్య పోటీ జరిగింది. ఇందులో జన్సీఈ వెంట్స్ టీమ్ గెలుపొందింది. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షుడు తామాడ క్రాంతి తో పాటు జైభీమ్ సంఘ అధ్యక్షుడు కిక్కర ఢిల్లీ రావు , పలు గ్రామాలకు చెందిన క్రీడా కారులు అభిమానులు, పలు సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా బడ్జెట్

**టెక్కలి, మార్చి 3(వార్త):** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని, ఈ బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ ప్రగతికి పునాది లాంటిదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బగాది శేషగిరిరావు అన్నారు. సోమవారం టెక్కలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన మొట్టమొదటి పూర్తి స్థాయి బడ్జెట్ లో సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేయడం జరిగింది, అని 2025-26 ఆర్థిక సంవత్సరానికి మొత్తం బడ్జెట్ రూ.3,22,359 కోట్లు. అని తెలిపారు.. వైసీపీ చేసిన విధ్వంసాల నుంచి వ్యవస్థలను పునరుద్దరిస్తూ అనేక సవాలను సంక్లిష్ట పరిస్థితులను అధిగమించే రాష్ట్రాన్ని పునర్నినిర్మించేలా బడ్జెట్‌ని రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమానికి పెద్దపేట వేస్తూ సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎస్సి,ఎస్టీ,బీసీ ఉప ప్రణాళికలకు కేటాయింపులు పెంచడం జరిగిందని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు హనుమంతు రామకృష్ణ, మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మామిడి రాము, పట్నం పార్టీ అధ్యక్షుడు కోళ్ల లవ కుమార్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పోలాకి షణ్ముఖ రావు, మహిళా టిడిపి అధ్యక్షురాలు మెండ దమయంతి, దల్లి ప్రసాద్ రెడ్డి, కోళ్ల కామేష్, ప్రఫుల్ల పరిద, సోడిముడి శివకిరణ్, యాళ్ల మల్లేష్, వాకాడ రామారావు, కరుకోల లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పర్యావరణ సమతుల్యతలో..**

## వన్యప్రాణుల పాత్ర కీలకం



**పలాస, మార్చి 3(వార్త):** పర్యావరణ సమతుల్యత పరిరక్షణలో వన్యప్రాణుల పాత్ర ఎంతో కీలకమని పలాస మండల ప్రత్యేక అధికారి, పశుసంవర్ధక సహాయ సంచాలకులు పి చంద్రశేఖర్, పలాస ఎంపీడీఓ కె.వసంత్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం పలాస ఎం పి డి ఓ కార్యాలయంలో ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత మరియు జీవవైవిధ్యం కాపాడుకోవడం తద్వారా వన్యప్రాణులు చాలా కీలక పాత్ర పోషిస్తాయన్నారుఅంతరించిపోతున్న వన్య ప్రాణులను కాపాడాలని, డి ఫారెస్ట్ స్టేషన్ వలన మానవ మనుగడ ప్రశ్నార్థకముగా ఉందన్నారు. ఆవాసాల నాశనం, వాతావరణ మార్పు, వేట ,అక్రమ రవాణా, మొక్కలు నరికివేత వలన అనేక జాతులకు ముప్పు కలుగుతుందని అన్నారు మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడవలసిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేలగోపాల్,ఈఓపిఆర్డి మెట్ట వైకుంఠ రావు, ఇరిగేషన్ అధికారి పి శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ సిబ్బంది కొర్ల మన్మధరావు, సంపతి రావు ఉమా, లక్ష్మణరావు ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌ల జోలికి వెళ్లొద్దు

**పలాస, మార్చి 3(వార్త):** యువత బెట్టింగ్ యాపుల జోలికి వెళ్ళకుండా చదువులకు,కెరీర్ కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ స్థానిక మూడు రోడ్ల జంక్షన్ నుండి పాత బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వజ్రపు కొత్తూరు మండల డిప్యూటి తాసిల్దార్ కె మురళి మాట్లాడుతూ ఇటీవల జిల్లాకు చెందిన సైనికుడు ముకుంద యువతకు బెట్టింగ్ యాప్స్ వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కలిగించడం అభినందనీయమని అన్నారు. బెట్టింగ్ యాప్స్ వలన ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకొని చాలామంది యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వీటి నుండి అందరూ దూరంగా ఉండాలని కోరారు. పలాస ఏపీఎన్జీవోస్ అధ్యక్షుడు బోనెల గోపాల్ మాట్లాడుతూ యువత తమ విలువైన సమయాన్ని చదువు వైపు మళ్లించి మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, సమాజానికి తద్వారా దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిలీప్ ,జీకే ప్రసాద్, సంపత్రావు జయరాం, దివాకర్ కార్తీక్, శేఖర్, తేజ పాల్గొన్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546